## భాష్యం స్కూల్లో హర్ ఘర్ తిరంగ వేడుకలు..



ఎమ్మిగనూరు ఆగష్టు 14 విభారె న్యూస్.. పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బుధవారం రాయలసీమ జోన్ సీఈవో అనిల్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మాచాని కవిత 'హర్ ఘర్ తిరంగ ' కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తహశీల్దార్ శేషఫణి, టౌన్ సీఐ సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్లు శ్రీదేవి, జ్యోతిర్మయి, యాక్సిస్ బ్యాంక్ ఉద్యోగులు, పోలీసులకు ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో విద్యార్థులతో వెళ్లి వారికి జాతీయ జెండాలను అందచేసి ముందస్తు స్వాత్యంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్ ఘర్ తిరంగ కార్యక్రమం పిలుపు మేరకు విద్యార్థులతో పాలుపంచుకున్నట్లు చెప్పారు. ఎందరో దేశ నాయకుల త్యాగఫలమే మనం స్వాత్యంత్రం పొందామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండాను అవిష్కరించి స్వాత్యంత్ర వేడుకలను పండుగల జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, అధ్యాకపకులు రాజేష్, సతీష్ ,రాఘున్న,రఘువీర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హర్ హర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ..



ఎమ్మిగనూరు ఆగష్టు 14 విభారె న్యూస్..కలెక్టర్,జిల్లా మెజిస్ట్రేట్, కర్నూలు వారి ఆదేశముల మేరకు,హర్ ఘర్ తిరంగా కార్యక్రమము లో భాగంగా, మునిసిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో తేదీ:14-08-2024 న ఉదయం 9.00 గంటలకు మునిసిపల్ కార్యాలయము నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో విద్యార్థులు,సచివాలయం సిబ్బంది, పొదుపు మహిళలు,ఎం.ఈ. ఓ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పదవి బాధ్యత చేపట్టిన డిఎస్పి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 14 బుధవారం డోన్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శాంతిభద్రతకు విఘాతం కలకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు

## కోట్లను మర్యాదపూర్వకంగా కలిసిన డి.ఎస్.పి...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-జూలై 14 డోన్ నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ సిఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే పోలీస్ అధికారులకు సూచించారు.



# 150 అడుగుల జాతీయ జెండాతో

# ఉల్చాల గ్రామంలో ర్యాలి



విభారే న్యూస్..ఆగస్టు 14 కర్నూల్ ప్రతినిధి కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కర్నూలు రూరల్ మండలం ఉల్చాల గ్రామంలో భారత స్వాతంత్ర్య దినోత్సవ పండగను యావత్ భారతదేశ ప్రజలంతా జరుపుకోవాలని ఉద్దేశంతో ఆజాదీకా అమృత్ అహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగా అంటే ప్రతి ఇంటిపైన మూడు రంగుల జాతీయ జెండాను ఎగరవేయాలని భారత ప్రధాని శ్రీనరేంద్రమోదీ విలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా మన ఉల్చాల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను చైతన్య పరచడానికై 150 అడుగుల జాతీయ జెండాను చేతపట్టుకోని గ్రామంలో స్కూలు హెడ్మాస్టర్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు జెండా యాత్ర గ్రామంలో విధుల నుంచి స్కూలు వరకు నిర్వహించారు ఈకార్యక్రమంలో ముఖ్య నాయకులు వేల్పులగోపాల్ మురళినాయుడు ఉల్చాల యూత్ అసోసియేషన్ ఉల్చాల లక్ష్మణ్ నాయుడు వ్యవస్థాపకులు ఉల్చాల యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పవర్ కళ్యాణ్ రామక్రిష్ణ మహేష్ వెంకటేష్ నాగరాజు రాంబాబు చిన్న మరియు గ్రామ ప్రజలు స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం....





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- జూలై 14 డోన్ పట్టణం శ్రీ కన్యకా పరమేశ్వరి హై స్కూల్ నందు. తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికేయ హరికిషన్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, జెసిలా గుప్తా, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ నాగరాజు, అక్షర స్కూల్ కరెస్పాండెంట్ రామకృష్ణ ప్రముఖులు కంబాలపాడు శంకర్ గౌడ్, గోవింద్ రెడ్డి, అడ్వకేట్ సుబ్బు యాదవ్, మోహన్ గౌడ్ , రాజా టాకీస్ రాణా లు హాజరయ్యారు.వైస్ చైర్మన్ హరికృష్ణ మాట్లాడుతూ డైరెక్టర్ మరియు కొరియోగ్రాఫర్ అయినటువంటి ఎంపీ చరణ్ తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్క యువతి, యువకులకు ఆదర్శంగా నిలిచారని, ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ఉండాలని తన పుట్టినరోజు సందర్భంగా డోన్ లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్నటువంటి చిన్నారులకు తన వంతు బాధ్యతగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి చరణ్ రక్తదానం చేస్తూ దాదాపు 55 మందితో రక్తదానం చేయించడమే కాకుండా తన అభిమానులతో, తిరుపతిలో మరియు వైజాగ్ లోను రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తం ఇప్పించడం పట్ల వందల మంది పిల్లలకు ప్రాణదానం చేశారని ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి వారు అభినందించారు స్నేహితులకు, అభిమానులకు, ప్రజలకు తను రుణపడి ఉంటాడని ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తమ వంతు సాయం కూడా చేస్తామని వారు తెలిపారు కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఎన్ ఎస్ యు ఐ తెలుగు విజయ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ మనోజ్ ,ఏబీవీపీ రవి ,పిడి ఎస్ యు పవన్ తోపాటు ఎంతోమంది విద్యార్థులు, యువకులు మరియు వ్యాపారవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించిన పోషకాహార కమిటీ సభ్యులు..



ఎమ్మిగనూరు ఆగష్టు 14 విభారె న్యూస్..ఆరోగ్యము సంపూర్ణ పోషక, పరిశుభ్రమైన వాతావరణము లో ఉండడానికి తగిన సౌకర్యాలు ఏర్పాట్లు చేసే విధంగా కృషి చేస్తామని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత ఆరోగ్య సేవలు మన ప్రజలందరూ పొందే విధంగా సహాయ సహకారాలు అందిస్తామని, పిల్లలకు ఇమ్యూనైజే షన్ పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పిల్లలకు యుక్త వయస్సులో, బాలింతలకు, గర్భిణీలకు ఆకుపచ్చని ఆకుకూరలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలు అంగన్వాడి అందించే పోషకాహా రంను తీసుకునే విధంగా పాత్ర వహిస్తున్నామని, ప్రస్తుత పరిస్థితులలో వర్షాల కారణంగా జ్వరాలు మలేరియా, డెంగీ, డయేరియా వంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దోమతెరలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని వివరించినామని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని విరేచనాలు, వాంతులు వంటివి జరిగితే హాస్పి టల్ కు పోవాలని, ప్రతి గురు వారం ఏఎన్సి క్లినిక్ నిర్వహిస్తా మని,12 వారాలలోపు పేరు నమోదు అంగన్వాడీ సెంటర్లో, ఏ ఎన్ ఎం దగ్గర నమోదు చేయించు కోవాలని తల్లి పాల గురించి తది తర విషయాలను వివరించాము. శిశువు పుట్టిన గంటలోపు పాలు తాపించాలని బిడ్డకు వెచ్చగా ఉండేలా చూసుకోవాలని బొడ్డు దగ్గర ఎలాంటి గాయాలు అయినా సొంత వైద్యం చేయరాదని ప్రతినెలా ఇమ్యూనైజేషన్ వేయించాలని, పోషకాహారం ఆరవ నెల నుండి మొదలుపెట్టాలని పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు తాపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధనమ్మ, జీనత్ భాను, మంజుల, లతా రాణి, నిర్మల, భాగ్యమ్మ, శాసిన్, సరోజమ్మ, నాగ శిరోమణి, క్రిస్టమ్మ, కాహీర్ భాను, ఏఎన్ఎం నాగమ్మ, లక్ష్మీ ఆశా వర్కర్, ఫయాజన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యా కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన ఆప్టా కార్యదర్శి..



కర్నూలు జిల్లా ప్రతినిధి ఆగష్టు 14 విభారె న్యూస్..విజయవాడ లో పాఠశాలవిద్యా కమిషనర్ కార్యాలయం లో పాఠశాల విద్యా కమిషనర్ విజయ రామారావు కి టీచర్ సర్దుబాటు పై ఆప్టా ప్రాతినిధ్యం ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్ రావు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మహాడీ తదితరులు పాల్గొన్నారు..

## తహాశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలసిన ఏపీజేఎఫ్ నాయకులు..




నందవరం ఆగస్టు14 విభారె న్యూస్..మండల కేంద్రంలో స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఏపీజేఎఫ్ మండల నాయకులు నూతన తహశీల్దార్ కె.శ్రీనివాసులు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు మేలు చేకూర్చే విదంగా జర్నలిస్టులు పని చేయాలని,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని పేద ప్రజలు తమ జీవన ప్రమాణాలు పెంచుకోవాలని అని అన్నారు. అలాగే జర్నలిస్టుల సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం తరపున పరిష్కరిస్తామని తహాశీల్దార్ జర్నలిస్టుల కు భరోసా నిచ్చారు.ఈ కార్యక్రమంలో నందవరం మండల ఏపీజేఎఫ్ గౌరవ అధ్యక్షులు వార్త సారధి,ఏపీజేఎఫ్ ఆదోని డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం నరసప్ప,ఏపీజేఎఫ్ నందవరం మండల అధ్యక్షులు జి రాజు,ఉపాధ్యక్షులు ఈరన్న,కోశాధికారి నాగేష్, ప్రధాన కార్యదర్శిఎంహనుమంతు,మండల కార్యవర్గ సభ్యులు బి గోవిందు,యం ఎర్రన్న,సి భీమన్న,రుక్మన్ బాషా,అరవింద్,ఖలీల్, ఆదోని తాలూకా కార్యవర్గ సభ్యులు ఉరుకుంద,తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాత దాత సాకారంతో అన్నదానం...




విభారెన్యూస్ డోన్ మా ప్రతినిది :-జూలై 14డోన్ పట్టణం చెందిన ఓ అజ్ఞాత దాత సహకారంతో స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం నాడు డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం బాలింతలకు రోగులకు పాలు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే మధ్యాహ్నం ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమంకూడాచేపట్టి వందలాదిమందిఆకలితీర్చడం జరిగింది. ఉదయం పాలు బ్రెడ్, మధ్యాహ్నం అన్నదానం చేయించిన అజ్ఞాతదాతకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు స్ఫూర్తి మధు, సభ్యులు నారాయణస్వామి, మోహన్ రెడ్డి, మహేంద్ర, వంషి, మోహన్ గౌడ్ విద్యార్థి సంఘం నాయకులు తెలుగు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టింగ్ ఇవ్వని ఐపిఎస్‌లకు మెమోలు

### నిత్యం ఆఫీసుకు హాజరు కావాల్సిందేనన్న డిజిపి

అమరావతి,ఆగస్ట్14( : ఏపీలో వెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ అధికారులు రోజూ హెడ్ క్వార్టర్లలో రిపోర్టు చేయాలని డీజీపీ ఆదేశించారు. వెయిటింగ్‌లో ఉంటూ అందుబాటులో ఉండని సీనియర్ ఐపీఎస్‌లకు డీజీపీ ద్వారకా తిరుమలరావు మెమోలు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉండి హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో లేనివారికి మెమోలు ఇచ్చారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న డీజీ ర్యాంకు అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్ సహా 16 మంది ఐపీఎస్ అధికారులకు మెమో జారీ అయ్యాయి. వెయిటింగ్ లో సీఐడీ మాజీ చీఫ్ సంజయ్, విజయవాడ మాజీ సీపీ కాంతి రాణా టాటా, కొల్లి రఘురామిరెడ్డి, అమ్మిరెడ్డి, విజయరావు, విశాల్ గున్ని, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి, రఘువీరా రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణ కాంత్ పటేల్, పాలరాజులకు డీజీపీ మెమో జారీ చేశారు. ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు డీజీపీ ఆఫీసులోనే ఉండాలని ఆదేశించారు. విధులు ముగిశాక అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లాలని డీజీపీ స్పష్టం చేశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190